# ప్రజలే నా బలం బలగం

- సంక్షేమమే రేపటి విజయానికి చిహ్నం
- పుట్టినింటి కానుక బతుకమ్మ చీరెలు
- అంతర్జాతీయ ప్రమాణాలతో ప్రభుత్వ విద్య
- మనసున్న మహరాజు సీఎం కేసీఆర్
- పట్టణాలకు దీటుగా పల్లెల అభివృద్ధి
- ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి
- అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు



గూడపల్లెలో సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

రేగొండ, అక్టోబర్ 4 : ప్రజలే దేవుళ్లు.. వారే నా బలం బలగం అని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని కొత్తపల్లి (బి), రావులపల్లె, రేగొండ, పెద్దంపల్లి, బాగిర్థిపేట, దుంపిల్లపల్లె, గూడెపల్లె, కొడవటంచ, జోగయ్యపల్లె, లింగాల, తిరుమలగిరి గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అలాగే ప్రభుత్వం అందించిన బతుకమ్మ చీరెలను మహిళలకు పంపిణీ చేశారు. కొత్తపల్లి (బి) నూతన గ్రామ పంచాయతీ నిర్మాణానికి, బాగిర్థిపేట, గూడెపల్లెలో గ్రామ సచివాలయ భవనాల ప్రారంభం, రేగొండ ప్రభుత్వ పాఠశాలలో మన ఊరు.. మన బడి , లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో గెస్ట్‌హౌస్‌తో పాటు పలు పనులకు శ్రీకారం చుట్టారు. రేగొండలోని రైతు వేదికలో మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఎమ్మెల్యే మాట్లాడారు. మనసున్న మహరాజు సీఎం కేసీఆర్ అన్నారు. ఇంటింటా సంక్షేమ పథకాలు అందిస్తూ ఆర్థికాభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో హ్యాట్రిక్ విజయం సాధించి మరింత అభివృద్ధి చేయనున్నారన్నారు. ప్రతి యేటా ప్రభుత్వ తరపున పుట్టింటి సారె అందజేయడం ఆనందంగా ఉందన్నారు. దూరదృష్టితో సీఎం కేసీఆర్ విద్య, వైద్యం, కరంట్, వ్యవసాయ రంగాలకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని తెలిపారు. మన ఊరు–మన బడి కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు, డిజిటల్ క్లాస్ రూంలు, అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యనందిస్తున్నట్లు చెప్పారు. ఏ గ్రామానికి వెళ్లినా పచ్చని పంట పొలాలతో కళకళలాడుతున్నాయన్నారు. మహిళలకు కుట్టుమిషన్‌తో పాటు మగ్గంవర్క్, బొటిక్ వంటి వాటిలో శిక్షణ ఇచ్చి ఆర్థికంగా ఆదుకోనున్నట్లు చెప్పారు. క్రీడా మైదానాలు ఏర్పాటు చేసి యువతలో క్రీడా నైపుణ్యం వెలికితీసేందుకు కేసీఆర్ క్రీడా కిట్స్ ఇస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో ప్రతిపక్షాలు భూస్థాపితమవడం ఖాయమని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే రేపటి విజయానికి సోపానమన్నారు. కాంగ్రెస్, బీజేపీ నేతలు చేస్తున్న తప్పుడు ప్రచారాలకు ప్రజలే తగిన బుద్ధి చెప్తారన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ చైర్మన్ సాంబారి సమ్మారావు, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు మోడెం ఉమేశ్‌గౌడ్, మండల ప్రత్యేకాధికారి సామెల్, ఎంపీడీవో సురేందర్‌గౌడ్, ఏఈ సతీశ్‌బాబు, పీఏసీఎస్ చైర్మన్ నడిపెల్లి విజ్జన్‌రావు, ఎంపీపీ పున్నం లక్ష్మి, వైస్ ఎంపీపీ కుందరు ఉమారాణి, జడ్పీటీసీ సాయిని విజయ, సర్పంచులు అడుప స్వప్న, ఏడునూతుల నిషిధర్‌రెడ్డి, కట్టరాణి, పబ్బ శ్రీనివాస్, విజయ, లింగంపెల్లి ప్రసాద్‌రావు, భాస్కర్, ఎంపీటీసీలు గంట గోపాల్, మైస సుమలత, కేసిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, ఎంపీటీసీ ఫోరం జిల్లా అధ్యక్షుడు ఎర్రబెల్లి రవీందర్‌రావు, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు ఇంగే మహేందర్, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండీ రహీం, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అంకం రాజేందర్, నాయకులు పున్నం రవి, మైస భిక్షపతి, కుందరు విద్యాసాగర్‌రెడ్డి, కోలెపాక భిక్షపతి, సామాల పాపిరెడ్డి, మాదాటి కర్ణాకర్‌రెడ్డి, గంజి రజినీకాంత్, రంజిత్, పేరాల ప్రశాంత్‌రావు, లింగారెడ్డి పాల్గొన్నారు.

## ఆడపడుచులకు పెద్దన్న సీఎం కేసీఆర్

**ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి**

గణపురం, అక్టోబర్ 4 : పేదింటి ఆడపడుచులకు పెద్దన్న సీఎం కేసీఆర్ అని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడి అన్నారు. బుధవారం మండలంలోని చెల్పూర్ గ్రామంలో మహిళలకు చీరెలు, యువతకు క్రీడా కిట్లు పంపిణీ చచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ఆడపడుచులకు ఏటా సీఎం కేసీఆర్ చీరెలు అందజేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ మధుసూదనారావు, ఎంపీటీసీలు రమాదేవి, సుధర్మ, ఉప సర్పంచ్ రజియా, తహసీల్దార్ సతీశ్‌కుమార్, ఎంపీడీవో అరుంధతి, బీఆర్ఎస్ నాయకులు రవీందర్, ఐతు రమేశ్, మాధవరావు, కొత్త వెంకన్న, సరిత, ఆర్ఐ రహ్మాద్, పంచాయతీ కార్యదర్శి హేమంత్, డీలర్స్ నర్సింగరావు, రవి పాల్గొన్నారు.

## అభివృద్ధిని చూసే బీఆర్ఎస్‌లోకి..

కృష్ణకాలనీ, అక్టోబర్ 4 : రాష్ట్రంలో సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధిని చూసే కాంగ్రెస్, బీజేపీల నుంచి ప్రతి రోజూ వందలాది మంది బీఆర్ఎస్‌లో చేరుతున్నారని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. బుధవారం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గండ్ర, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి సమక్షంలో కాంగ్రెస్‌కు మాజీ ఎంపీటీసీ కొలిపాక రవి, జిల్లా కేంద్రానికి చెందిన నాయకులు, సింగరేణి కాంట్రాక్టు సూపర్‌వైజర్లు దొంగల శంకర్, గోగు మల్లయ్య, బోయిని మధుకర్, గోగు అనిల్ కుమార్, బొచ్చు రవీందర్, రేగొండ మండలం చిన్న కోడెపాక గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు బొట్ల జంపయ్య, బొట్ల సాంబయ్య, జూపాక మల్లేశం, కంకం రాములు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికకి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో పార్టీ అర్బన్ అధ్యక్షుడు కటకం జనార్దన్, జిల్లా నాయకుడు సెగ్గం సిద్ధు, ఎస్సీ సెల్ అర్బన్ అధ్యక్షుడు మోకిడి అశోక్ పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌లో చేరిన వారితో ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

# ఆడబిడ్డలను గౌరవించే సంస్కృతి మనదే

- మహిళలు ఆనందంగా పండుగ జరుపుకొనేందుకే చీరెలు
- భూపాలపల్లి జడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణీ రాకేశ్
- కాటారం మండలకేంద్రంలో బతుకమ్మ చీరెల పంపిణీ

కాటారం, అక్టోబర్ 4 : ఆడబిడ్డలను గౌరవించే గొప్ప సంస్కృతి మనదేనని, బతుకమ్మ పండుగను మహిళలు ఆనందంగా జరుపుకోవాలని కేసీఆర్ ప్రభుత్వం సర్కారు సారెగా చీరెలను అందజేస్తున్నదని భూపాలపల్లి జడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణీ రాకేశ్ అన్నారు. ఈ మేరకు మండలకేంద్రంలోని రైతు వేదికలో బుధవారం మహిళలకు బతుకమ్మ చీరెల పంపిణీని ఆమె లాంఛనంగా ప్రారంభించి మాట్లాడారు. నాడు ఉమ్మడి రాష్ట్రంలో సిరిసిల్లలోని చేనేత కార్మికులు ఉపాధి లేక రోజుకొకరు ఆత్మహత్యలు చేసుకునేవారనీ, స్వరాష్ట్రం వచ్చాక సీఎం కేసీఆర్ పాలనలో చేనేత రంగం మళ్లీ జీవం పోసుకుందని, వారికి ఉపాధి కల్పించే ఉద్దేశంతో బతుకమ్మ పండుగకు చీరెలు తయారు చేసే బాధ్యతలు అప్పగించి ప్రోత్సహిస్తున్నదన్నారు. విశ్వ వ్యాప్తంగా తెలంగాణ రాష్ట్ర ఆత్మగౌరవానికి బతుకమ్మ ప్రతీకగా నిలిచిందని, ఎంతో ఉత్సాహంగా జరుపుకొనే ఈ పండుగకు ఆడబిడ్డలందరూ కొత్త చీరెలు ధరించాలని సీఎం కేసీఆర్ చీరెల పంపిణీ ప్రారంభించారన్నారు. మండల మహిళలు పండుగ రోజున ఈ చీరెలను ధరించి వేడుకల్లో పాల్గొనాలని శ్రీహర్షిణి కోరా రు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సంజీవ రావు, తహసీల్దార్ నాగరాజు, ఎంపీడీవో శంకర్, సర్పంచ్ తోట రాధమ్మ, ఎంపీపీ పంతకాని సమ్మయ్య, ఎంపీవో ఉపేంద్రయ్య, ఎంపీటీసీలు జనార్దన్, మహేశ్వరి, ఆర్ఐ వెంకన్న, కార్యదర్శి షగీర్ ఖాన్ పాల్గొన్నారు.



రైతు వేదికలో బతుకమ్మ చీరెలను పంపిణీ చేస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణి

# బతుకమ్మను ఆనందంగా జరుపుకోవాలి

- మహిళలకు సీఎం కేసీఆర్ కానుకగా చీరెలు
- విద్యార్థులు క్రీడారంగంలో రాణించేందుకు క్రీడా కిట్లు
- పేదింటి ఆడబిడ్డలకు కల్యాణలక్ష్మి చెక్కులు
- జడ్పీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి



కేసీఆర్ స్పోర్ట్స్ కిట్లు పంపిణీ చేస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి

గోవిందరావుపేట, అక్టోబర్ 4 : ప్రతి బతుకమ్మ పండుగను మహిళలు ఆనందంగా జరుపుకోవాలనే సీఎం కేసీఆర్ ప్రభుత్వం చీరెలు అందజేస్తున్నదని జడ్పీ చైర్‌పర్సన్, బీఆర్ఎస్ ములుగు నియోజకవర్గ అభ్యర్థి బడే నాగజ్యోతి అన్నారు. మండలకేంద్రంలోని రైతు వేదిక భవన్‌లో బుధవారం మహిళలకు బతుకమ్మ చీరెలు, కల్యాణలక్ష్మి చెక్కులు, విద్యార్థులకు క్రీడా కిట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు నిలయమైన బతుకమ్మ పండుగను మహిళలు సంబురంగా నిర్వహించుకోవాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మహిళలకు ఉచితంగా చీరెలు పంపిణీ చేయడం హర్షించదగిన విషయమన్నారు. ముందు చూపుతో సీఎం కేసీఆర్ పేదింటి ఆడబిడ్డలకు కల్యాణలక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టి భరోసా కల్పించారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న రూ.లక్షా116 వారి కుటుంబానికి ఎంతో అండగా నిలుస్తున్నట్లు చెప్పారు. రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరికీ చెక్కులు ఇవ్వడం హర్షించదగిన విషయమన్నారు. ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు, సైడ్ డ్రైనేజీలు ఏర్పాటు చేస్తూ పల్లెల్లో కొత్త కళ నింపింది సీఎం కేసీఆరే అన్నారు. ఈ సందర్భంగా 20మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. రెండు నెలల క్రితం కురిసిన భారీ వర్షాలతో సర్వం కోల్పోయిన పది కుటుంబాలకు ప్రభుత్వం ఒక్కొక్కరికి రూ.10 వేలు మంజూరు చేయగా వారికి జడ్పీ చైర్‌పర్సన్ చెక్కులు అందజేశారు. ప్రాజెక్టునగర్‌లోని 8కుటుంబాలు, పస్రా గ్రామంలోని 2 కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేశారు. అలాగే మండలంలోని 35క్రీడా ప్రాంగణాలకు కేసీఆర్ స్పోర్ట్స్ కిట్లను అందించగా వాటిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డీఎస్ వెంకన్న, ఎంపీపీ సూడి శ్రీనివాస్‌రెడ్డి, తహసీల్దార్ అల్లం రాజ్‌కుమార్, ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్, ఎంపీటీసీలు, సర్పంచులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## వనదేవతలకు బతుకమ్మ చీరె

**గట్టమ్మ, సమ్మక్క-సారలమ్మకు సమర్పించిన జడ్పీ చైర్‌పర్సన్ నాగజ్యోతి**

తాడ్వాయి/ ములుగు రూరల్, అక్టోబర్ 4 : వనదేవతలు మేడారం సమ్మక్క–సారలమ్మ, గట్టమ్మకు బుధవారం జడ్పీ చైర్‌పర్సన్, ములుగు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి బతుకమ్మ చీరెలు సమర్పించారు. బతుకమ్మ పండగను పురస్కరించుకుని ప్రభుత్వం జిల్లాకు పంపిణీ చేసిన చీరెల్లో మొదటి చీరెను అమ్మవార్లకు సమర్పించారు. అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని, రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేసే శక్తిని ఆయనకు ప్రసాదించాలని అమ్మవార్లను వేడుకున్నట్లు నాగజ్యోతి తెలిపారు. కార్యక్రమంలో సర్పంచులు చిడెం బాబురావు, గొంది శ్రీధర్, దాసరి రమేశ్, పూజారుల సంఘం అధ్యక్షుడు జగ్గారావు, బీఆర్ఎస్ తాడ్వాయి మండల అధ్యక్షుడు దండుగుల మల్లయ్య, నాయకులు బాపిరెడ్డి, నాగరాజు, వసంతరావు, రఫిక్, నేరేళ్ల శంకర్ పాల్గొన్నారు.